**విలేకరులు కావలెను**
తెలుగు రాష్ట్రాల్లో ప్రజా ఆదరణ పొందుతున్న ప్రజా ముద్ర న్యూస్ ఛానెల్ మరియు పత్రిక సందు పనిచేయుటకు అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు మరియు మండలాలు వారీగా రిపోర్టర్స్ (విలేకర్లు) కావలెను. ఆసక్తిగల వారు సంప్రదించండి
95738 00809

ప్రజా ముద్ర
తెలుగు డిజిటల్ దినపత్రిక
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం !
PRAJA MUDRA NEWS
Follow /

సంపుటి: 01 సంచిక: 331 సంపాదకులు కె. నరేష్ కుమార్ 10 సోమవారం ఆగస్టు 2026 పేజీలు: 8 వెల: రూ. 3/-
Published from , Nizamabad, Hyderabad, Rangareddy, Warangal, Medak, Mahabub Nagar, Mahabubabad, Khammam, Karimnagar, Nalgonda, Adilabad



# గడువు పొడిగింపు లేదు

**ఇప్పటికే రెండుసార్లు పొడిగించిన ఈసీ**

**నేటితో ముగియనున్న 'సర్' ఎన్యుమరేషన్ ఫారాల గడువు**
**ఎన్యుమరేషన్ పత్రాలు అందించని ఓటర్లకు ముసాయిదా జాబితాలో చోటు దక్కని ప్రమాదం**
**రాష్ట్రంలో మొత్తం 3.38 కోట్ల మంది ఓటర్లకు గాను 2,64,30,494 పత్రాల డిజిటైజేషన్ పూర్తి**
**యాదాద్రి భువనగిరి టాపర్ (94.30%)**
**జనగామ (91.69%), సూర్యాపేట (90.43%), మెదక్ (90.54%), మహబూబాబాద్ (90.07%) ఆ తదుపరి స్థానాల్లో**
**హైదరాబాద్ జిల్లాలో అత్యంత కనిష్ఠంగా 58.58 శాతం మాత్రమే నమోదు**

హైదరాబాద్ (ఎలక్షన్ విభాగం): తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ముగింపు ఘట్టానికి చేరుకుంది. ఓటర్లు భర్తీ చేసిన ఎన్యుమరేషన్ పత్రాలను సంబంధిత బూత్ లెవల్ అధికారులకు (బీఎల్‌వో) సమర్పించే గడువు సోమవారంతో ముగియనుంది. ఈ పత్రాల సమర్పణ గడువును ఇప్పటికే ఈసీ రెండుసార్లు పొడిగించిందని, ఇకపై ఏమాత్రం పొడిగించే యోచన లేదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికార్యాలయ వర్గాలు తేల్చిచెప్పాయి.

2.64 కోట్ల పత్రాల డిజిటలైజేషన్ పూర్తి

ఎలక్షన్ కమిషన్ ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు విడుదల చేసిన గణాంకాల నివేదిక ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 78.14 శాతం డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయింది. రాష్ట్రంలో ఉన్న మొత్తం 3,38,26,448 మంది నమోదుకృత ఓటర్లకు 100 శాతం ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయగా, ఇప్పటివరకు 2,64,30,494 పత్రాల డిజిటలైజేషన్ విజయవంతంగా పూర్తయినట్లు అధికారులు వెల్లడించారు.

యాదాద్రి భువనగిరి టాప్ -- హైదరాబాద్

మిగతా 2లో



# భారతదేశపు అతిపెద్ద శక్తి యువత

**అన్యాయమైన వ్యవస్థలపై తిరుగుబాటు చేయాలి**
**భవిష్యత్తుపై దిక్కుతోచని స్థితిలో నీట్ అభ్యర్థులు..**
**వీధుల నుంచి పార్లమెంట్ వరకు..**
**బాధితుల తరపున కాంగ్రెస్ పోరాటం**
**విద్యార్థుల ప్రతి అడుగులోనూ అండగా ఉంటాం**
**నిరుద్యోగం, పేపర్ లీకేజీలపై సమరం..**
**ప్రయాగ్‌రాజ్ వేదికగా కేంద్రంపై పోరుబాట**
**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ**

2

*నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా శాంతియుతంగా ఆందోళన చేపట్టిన విద్యార్థులపై జరిగిన పోలీసుల దాడి ఘటనపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మౌనం వహించడాన్ని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా తప్పుబట్టారు. ఎప్పటికైనా ఈ ఘటనపై అమిత్ షా సమాధానం చెప్పక తప్పదని హెచ్చరించారు.*

# అమరుల త్యాగఫలమే నేటి ప్రశాంత తెలంగాణ

**అమరుల కుటుంబాలకు క్యూఆర్ కోడ్ కార్డుల పంపిణీ**
**ఒకే వేదికపై పోలీస్ అమరవీరుల కుటుంబాల సమస్యల పరిష్కారం**
**వరంగల్‌లో డీజీపీ నేతృత్వంలో ప్రత్యేక దర్బార్**
**పోలీస్ అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి 'టీజీ-వీర్' పోర్టల్ ఆవిష్కరించిన డీజీపీ సీ.వీ. ఆనంద్!**
**శాంతిభద్రతల పరిరక్షణలో ప్రాణాలు అర్పించిన వీరుల సేవలు చిరస్మరణీయం**



వరంగల్ (క్రైమ్/శాంతిభద్రతల విభాగం): విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి తెలంగాణ పోలీస్ శాఖ మరొక చారిత్రాత్మక మైలురాయిని ఆవిష్కరించింది. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శనివారం పర్యటించిన రాష్ట్ర డీజీపీ సీ.వీ. ఆనంద్, నక్సలిజంపై పోరాటంలో అమరులైన 28 మంది పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులతో నేరుగా సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబ సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'టీజీ-వీర' గ్రీవెన్స్ పోర్టల్‌ను ఆవిష్కరించారు.

ఒకే వేదికపైకి సంక్షేమ సేవలు - క్యూఆర్ కోడ్ కార్డులు

ఈ సందర్భంగా డీజీపీ ఆనంద్ మాట్లాడుతూ.. అమరవీరుల కుటుంబాలకు చెందిన ఎక్స్‌గ్రేషియా, కారుణ్య నియామకాలు, ఇంటి స్థలాల కేటాయింపు, పెన్షన్ మరియు ఇతర ప్రభుత్వ సంక్షేమ ఫలాల ఫిర్యాదులను ఒకే వేదికపై పరిష్కరించడమే ఈ పోర్టల్ ప్రధాన ఉద్దేశమని వెల్లడించారు. యూనిట్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి అధికారుల వరకు ఫిర్యాదుల పురోగతిని పర్యవేక్షించేలా డిజిటల్ వ్యవస్థను తీర్చిదిద్దినట్లు తెలిపారు. అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులకు క్యూఆర్ (ఞ=) కోడ్‌తో కూడిన ప్రత్యేక గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. స్థలాల రిజిస్ట్రేషన్లు, టైటిల్ వివాదాలపై కుటుంబ సభ్యులు ఇచ్చిన వినతులను స్వీకరించి, సత్వరమే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

అమరుల త్యాగఫలమే నేటి తెలంగాణ ప్రశాంతత

తన సర్వీసు ప్రారంభంలో నక్సలిజం ఉధృతంగా ఉన్న సమయంలో వరంగల్ జిల్లాలో విధులు నిర్వహించిన జ్ఞాపకాలను

మిగతా 2లో



2

# పోలీసుల ముందే విచక్షణారహిత దాడి

**ఖాకీలు కేవలం బీజేపీకే రక్షణ కల్పిస్తున్నారు"**
**మాజీ సీఎం మమత ఫైర్**
**ఖాకీల రక్షణ వలయాన్ని దాటుకుని మరీ కారును చుట్టుముట్టిన దుండగులు**



2

# ఘనంగా 'క్విట్ ఇండియా' దినోత్సవం

**రాజ్యాంగ స్ఫూర్తి పరిరక్షణే సమరయోధులకు నిజమైన నివాళి!**

# 'డ్రంక్ అండ్ డ్రైవ్' రాక్షసత్వానికి మెడికో బలి

**రాజమండ్రిలో కారుతో ఢీకొట్టిన తాగుబోతులు**
**దస్వంత్, ఆండ్రూ జోసెఫ్**
**తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చేరిన ప్రియాంక ఆదివారం సాయంత్రం కన్నుమూత**
**పోలీసుల కస్టడీలో నిందితులు..**
**కఠినంగా శిక్షించాలని విద్యార్థుల డిమాండ్**



2

మద్యం మత్తులో ఉన్న ఇద్దరు యువకులు కారుతో ఢీకొట్టిన ఘటనలో తీవ్రంగా గాయపడిన మెడికల్ విద్యార్థిని ప్రియాంక చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం ప్రాణాలు కోల్పోయింది. గత వారం రోజులుగా సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న ఆమె ఆరోగ్యం మరింత క్షీణించడంతో మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.



# పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబానికి కేసీఆర్ పరామర్శ

**బీఆర్ఎస్ తరపున రూ.2.25 కోట్ల భారీ ఆర్థిక సాయం**
**ఇద్దరు పిల్లల భవిష్యత్తుకు రూ.1 కోటి చొప్పున మొత్తం రూ.2 కోట్లు కేటాయింపు**
**తల్లి అమృతమ్మ సంక్షేమం కోసం ఆమె పేరుపై బ్యాంకులో రూ.25 లక్షల జమ**
**పిల్లల చదువు, భవిష్యత్ అవసరాల బాధ్యత బీఆర్ఎస్ పార్టీదేనని హామీ**
**పెద్ది మరణం తెలంగాణ ఉద్యమానికి తీరని లోటు**
**కంటతడి పెట్టుకుని కుటుంబ సభ్యులకు అండగా నిలిచిన గులాబీ అధినేత కేసీఆర్**

నల్లబెల్లి/నర్సంపేట (వరంగల్): తెలంగాణ ఉద్యమ నాయకుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దివంగత పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు ఆదివారం వరంగల్ జిల్లా నల్లబెల్లిలోని వారి స్వగృహంలో పరామర్శించారు. పెద్ది నివాసానికి చేరుకున్న కేసీఆర్, ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం తీవ్ర శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్‌రెడ్డితో ఉన్న ఉద్యమ అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ కేసీఆర్ తీవ్ర భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్నారు. పెద్ది మరణం పార్టీకి, తెలంగాణ ఉద్యమానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.

పిల్లల పేరిట చెరో కోటి -- తల్లికి రూ. 25 లక్షలు

పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబ సంక్షేమానికి బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ బాధ్యత వహిస్తుందని ప్రకటిస్తూ.. పార్టీ తరపున రూ. 2.25 కోట్ల భారీ ఆర్థిక సాయాన్ని కేసీఆర్ అందజేశారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి ఇద్దరు పిల్లల భవిష్యత్తు, చదువుల నిమిత్తం చెరో రూ.1 కోటి చొప్పున మొత్తం

మిగతా 2లో

# అడవులను కాపాడుకుంటూనే అభివృద్ధి సాధించాలి

**గిరిజన సంక్షేమానికి రూ.18,745.16 కోట్లు కేటాయించాం**
**ఆదివాసీ సేవలకు ప్రభుత్వం కట్టుబాటు!**
**గిరిజనుల ఆత్మగౌరవ పోరాట చరిత్రకు ప్రతీక 'రాంజీగోండ్ మ్యూజియం'**
**ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**




2

## భారతదేశపు అతిపెద్ద శక్తే యువత..

న్యూఢిల్లీ / ప్రయాగ్‌రాజ్ ఆగస్టు 09:నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా శాంతియుతంగా ఆందోళన చేపట్టిన విద్యార్థులపై జరిగిన పోలీసుల దాడి ఘటనపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మౌనం వహించడాన్ని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా తప్పుబట్టారు. ఎప్పటికైనా ఈ ఘటనపై అమిత్ షా సమాధానం చెప్పక తప్పదని హెచ్చరించారు. జాతీయ స్థాయి పరీక్షల నిర్వహణలో విఫలమై విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీ క్షమాపణలు చెప్పాల్సింది పోయి.. విద్యార్థులనే క్షమిస్తున్నానంటూ వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉందన్నారు.

'ఛాత్రోంకీ గూంజ్' లో కన్నీటి పర్యంతమైన బాధితుడు

ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ కెపి గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన 'ఛాత్రోంకీ గూంజ్' (విద్యార్థుల ప్రతిధ్వని) కార్యక్రమంలో ఓ బాధిత విద్యార్థి తనతో పంచుకున్న వేదనను రాహుల్ గాంధీ సామాజిక మాధ్యమం 'ఎక్స్' (ట్విట్టర్) ద్వారా పంచుకున్నారు.

ఉన్న భూమిని అమ్ముకుని, అది కూడా చాలక అప్పులు చేసి రాత్రింబవళు కష్టపడి పరీక్షకు సిద్ధమైతే.. పేపర్ లీకేజీ వల్ల తమకు చివరికి నిరాశే మిగిలిందని సదరు విద్యార్థి వాపోయినట్లు తెలిపారు.

ప్రస్తుతం తనకు మరే దారీ కనిపించడం లేదని ఆ విద్యార్థి ఆవేదన వ్యక్తం చేశాడని రాహుల్ పేర్కొన్నారు.

"ఇది విద్యార్థి వైఫల్యం కానే కాదు.. వారి కష్టానికి తగిన ప్రతిఫలాన్ని, న్యాయాన్ని ఇవ్వలేని ప్రస్తుత ప్రభుత్వ వ్యవస్థల వైఫల్యం" అని రాహుల్ గాంధీ కేంద్రంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. యువతే దేశానికి నిజమైన వెలుగు అని, వారికి కాంగ్రెస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

**ఇండియన్ యూత్ కాంగ్రెస్‌కు శుభాకాంక్షలు**

ఇండియన్ యూత్ కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సంస్థ సభ్యులందరికీ రాహుల్ గాంధీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

"భారతదేశపు అతిపెద్ద శక్తి మన యువతే. యువ భారతీయులు తమ హక్కులు, కలలు, ఆకాంక్షల కోసం పోరాడటానికి, తమ గళాన్ని వినిపించడానికి ఐవైసీ ఒక అద్భుతమైన వేదికగా నిలుస్తోంది" అని కొనియాడారు. యువతకు వ్యతిరేకంగా రూపొందుతున్న వ్యవస్థలపై పోరాటంలో ఐవైసీ ప్రతి అడుగులోనూ విద్యార్థులకు అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ప్రయాగ్‌రాజ్ సభలోనూ నిరుద్యోగ సమస్య, పరీక్షల లీకేజీలపై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును రాహుల్ గాంధీ ఎండగట్టారు.

## పోలీసుల ముందే విచక్షణారహిత దాడి..

**కోల్‌కతా ఆగస్టు 09:**పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీకి తీవ్ర చేదు అనుభవం ఎదురైంది. ఉత్తర 24 పరగణాల జిల్లా హాలిసహర్‌లో పర్యటిస్తున్న సమయంలో ఆమె కాన్వాయ్‌పై గుర్తుతెలియని వ్యక్తులు ఇటుకలు, రాళ్లు, బురదతో దాడికి తెగబడ్డారు. పోలీసు కస్టడీలో మరణించిన టీఎంసీ కౌన్సిలర్ భర్త బిర్జు కియోత్ కుటుంబాన్ని పరామర్శించేందుకు ఆదివారం ఆమె అక్కడకు వెళ్లిన సందర్భంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

కారు కిటికీ తెరిచి ఉంటే నా తల పగిలేది: మమతా బెనర్జీ

పోలీసుల భద్రత ఉన్నప్పటికీ నిందితులు వారిని దాటుకుంటూ వచ్చి దాడి చేయడంతో మమతా బెనర్జీ తీవ్ర ఆగ్రహం, ఆందోళన వ్యక్తం చేశారు."పోలీసుల కళ్లెదుటే బయటి నుంచి వచ్చిన సంఘవిద్రోహ శక్తులు నా కారుపై విచక్షణారహితంగా రాళ్లు, ఇటుకలు, బురద విసిరారు.""ఒకవేళ నా కారు కిటికీ అద్దాలు తెరిచి ఉంటే నా తల పగిలిపోయేది.. నేను ప్రాణాలు కోల్పోయి ఉండేదాన్ని.""ఇంతటి తీవ్రమైన దాడిని నేను ఎప్పుడూ ఎదుర్కోలేదు. మమ్మల్ని కాపాడేందుకు పోలీసులు ఏమీ చేయలేదు, వాళ్లు కేవలం బీజేపీకే రక్షణ కల్పిస్తున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు.

ఖండించిన బీజేపీ

ముఖ్యమంత్రి కారుపై జరిగిన దాడిని బీజేపీ పశ్చిమ బెంగాల్ అధ్యక్షుడు సమీక్ భట్టాచార్య ఖండించారు. ఈ హింసాకాండతో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. దాడికి పాల్పడిన నిందితులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తృణమూల్ కాంగ్రెస్ నాయకులు, ఎంపీ అభిషేక్ బెనర్జీపై జరిగిన దాడి ఘటన మరవకముందే.. స్వయంగా ముఖ్యమంత్రి మమతా బెనర్జీపైనే దాడి జరగడం పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది.

## లోక్‌సభ ముందుకు చారిత్రక బిల్లులు!

లావాదేవీలకు అనుగుణంగా బ్యాంకింగ్ సాక్ష్యాధారాల చట్టాన్ని ఆధునీకరించే బిల్లును కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పరిశీలన, ఆమోదం కోసం మూవ్ చేస్తారు. పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్-2007, ఇన్‌కమ్ టాక్స్ యాక్ట్-2025లలో అవసరమైన మార్పుల కోసం ఎగువసభ దీనిని పరిశీలించనుంది. ఈ కీలక బిల్లులతో పాటు కేంద్ర మంత్రులు గజేంద్ర సింగ్ షెకావత్, జయంత్ చౌదరిలతో పాటు పలువురు మంత్రులు తమ శాఖలకు సంబంధించిన అధికారిక పత్రాలను సభ సమక్షంలో ఉంచనున్నారు.

## గడువు పొడిగింపు లేదు

వెనుకంజ

జిల్లాల వారీగా ప్రగతిని పరిశీలిస్తే.. యాదాద్రి-భువనగిరి జిల్లా 94.30 శాతం డిజిటైజేషన్ సాధించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. ఆ తదుపరి స్థానాల్లో జనగామ (91.69%), మెదక్ (90.54%), సూర్యాపేట (90.43%), మహబూబాబాద్ (90.07%) జిల్లాలు ముందంజలో ఉన్నాయి. అయితే, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో డిజిటలైజేషన్ ప్రక్రియ ఆశించిన స్థాయిలో సాగకపోవడంతో హైదరాబాద్ జిల్లా అత్యంత కనిష్ఠంగా 58.58 శాతంతో చివరి స్థానంలో నిలిచింది. ఇప్పటివరకు ఎన్యుమరేషన్ ఫారాలు అందించని ఓటర్లు తక్షణమే బీఎల్‌వోలను సంప్రదించి సమర్పించాలని సీఈవో కార్యాలయం స్పష్టం చేసింది.

## అమరవీరుల త్యాగఫలమే నేటి ప్రశాంత తెలంగాణ

డీజీపీ గుర్తుచేసుకున్నారు. "ఆ రోజుల్లో పోలీస్ సిబ్బంది ప్రాణాలకు తెగించి చేసిన సేవలు మరువలేనివి. నేడు రాష్ట్రంలో నెలకొన్న సురక్షిత, ప్రశాంత వాతావరణానికి పోలీస్ అమరవీరుల పరమోన్నత త్యాగాలే కారణం" అని కొనియాడారు. అమరవీరుల కుటుంబాలకు అన్ని వేళలా అండగా నిలవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతను డీజీపీ ఆదేశించారు.

# పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబానికి కేసీఆర్ పరామర్శ



రూ.2 కోట్లు కేటాయించారు. అలాగే ఆయన తల్లి అమృతమ్మ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఆమె పేరిట బ్యాంకులో రూ.25 లక్షలు జమ చేయనున్నట్లు వెల్లడిస్తూ, దానికి సంబంధించిన అధికారిక పత్రాలను కుటుంబీకులకు అందజేశారు. వరంగల్ జిల్లా సీనియర్ నాయకులతో చర్చించిన అనంతరమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

ధైర్యాన్నింపిన కేసీఆర్ -- మార్మోగిన నినాదాలు

పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదినకర్మ పూర్తయిన తర్వాత జిల్లా పార్టీ ముఖ్య నేతలతో సమావేశమై, కుటుంబానికి అందించాల్సిన ఇతర సహాయ సహకారాలపై తుది నిర్ణయాలు తీసుకుంటామని బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి. కాగా, కేసీఆర్ నల్లబెల్లి పర్యటన సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు, పెద్ది అభిమానులు వేలాదిగా తరలివచ్చారు. దారిపొడవునా కాన్వాయ్‌ను ఆపి కార్యకర్తలకు ధైర్యం చెప్పిన కేసీఆర్‌కు శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. దీంతో నల్లబెల్లి ప్రాంగణమంతా 'జై తెలంగాణ', 'జై కేసీఆర్' నినాదాలతో మార్మోగింది.

## మద్యం మత్తు తెచ్చిన విపత్తు

**హైదరాబాద్ / రాజమహేంద్రవరం ఆగస్టు 09:**మద్యం మత్తులో ఉన్న ఇద్దరు యువకులు కారుతో ఢీకొట్టిన ఘటనలో తీవ్రంగా గాయపడిన మెడికల్ విద్యార్థిని ప్రియాంక చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం ప్రాణాలు కోల్పోయింది. గత వారం రోజులుగా సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న ఆమె ఆరోగ్యం మరింత క్షీణించడంతో మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

అసలేం జరిగింది?

ఆంధ్రప్రదేశ్‌లోని రాజమహేంద్రవరంలో ఈ నెల 3వ తేదీ రాత్రి ప్రియాంక తన స్నేహితుడితో కలిసి సినిమా హాల్ నుంచి బయటకు వచ్చింది. అదే సమయంలో తీవ్రంగా మద్యం సేవించి కారు నడుపుతున్న దస్వంత్, ఆండ్రూ జోసఫ్ అనే ఇద్దరు యువకులు తమ వాహనంతో ప్రియాంక ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని వేగంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ప్రియాంక తలకు తీవ్ర గాయాలయ్యాయి.

కాపాడేందుకు వైద్యుల శ్రమ ఫలించలేదు

ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు ప్రియాంకను రాజమండ్రిలోని స్థానిక ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తీసుకువచ్చారు. నాటి నుంచి ఐసీయూలో వెంటిలేటర్‌పై ఉంచి, ఆమెను బతికించేందుకు వైద్యులు శతవిధాలా ప్రయత్నించినప్పటికీ పరిస్థితి సహకరించకపోవడంతో ఆదివారం సాయంత్రం తుదిశ్వాస విడిచింది.

నిందితులకు 14 రోజుల రిమాండ్

మద్యం మత్తులో ఈ ఘాతుకానికి ఒడిగట్టిన నిందితులు దస్వంత్, ఆండ్రూ జోసఫ్‌లను పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారు. న్యాయస్థానంలో హాజరుపరచగా కోర్టు వారికి 14 రోజుల పాటు రిమాండ్ విధించింది. కాగా, ప్రాణాలు కాపాడాల్సిన కాబోయే వైద్యురాలు, తాగుబోతుల నిర్లక్ష్యానికి బలైపోవడం పట్ల కుటుంబ సభ్యులు, తోటి విద్యార్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

## ముద్రగడ పద్మనాభం సంతాప సభ

విశాఖపట్నం (రాజకీయ/సామాజిక విభాగం) ఆగస్టు 09:కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి దివంగత ముద్రగడ పద్మనాభం జ్ఞాపకార్థం 'విశాఖ కాపునాడు' ఆధ్వర్యంలో విశాఖపట్నంలో శనివారం ఘనంగా సంతాప సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ముద్రగడతో తనకు ఉన్న సుదీర్ఘ రాజకీయ, వ్యక్తిగత అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

**అలుపెరగని పోరాట యోధుడు**

ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి, ముఖ్యంగా కాపు సామాజిక వర్గపు హక్కులు, సంక్షేమం కోసం ముద్రగడ పద్మనాభం జీవితాంతం అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. రాజకీయాలకంటే ప్రజా శ్రేయస్సే పరమావధిగా జీవించిన ఆయన, ప్రజా జీవితంలో తనదైన ప్రత్యేక ముద్ర వేశారని స్పష్టం చేశారు. వారి మృతి పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ, ముద్రగడ కుటుంబ సభ్యులకు తమ పార్టీ తరపున, వ్యక్తిగతంగా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

సంతాప సభలో పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, మాజీ మంత్రులు ప్రసంగించారు. మాజీ మంత్రులు కురసాల కన్నబాబు, గుడివాడ అమర్నాథ్, అవంతి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, కరణం ధర్మశ్రీ, మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, మజ్జి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ముద్రగడ సేవలను స్మరించుకున్నారు. ముద్రగడ ఆశయాలను, ఆయన ప్రారంభించిన సామాజిక చైతన్య స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని వక్తలు పిలుపునిచ్చారు. ఈ సంతాప సభకు విశాఖ కాపునాడు ప్రతినిధులు, ముద్రగడ పద్మనాభం అభిమానులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మరియు వివిధ సామాజిక వర్గాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై అశ్రునయనాల నడుమ ఘనంగా నివాళు లర్పించారు.

## గిరిజన ఆచారాలు, కళలు దేశానికే ఆదర్శం

**అమరావతి (గిరిజన సంక్షేమ విభాగం) ఆగస్టు 9 :**ప్రపంచ ఆదివాసీ దినోత్సవం (ఆగస్టు 9) సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర గిరిజన సమాజానికి హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రకృతితో మమేకమై తరతరాలుగా తమ ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు, కళలు మరియు జీవన విలువలను కాపాడుకుంటూ వస్తున్న గిరిజన సమాజం రాష్ట్రానికి అమూల్యమైన సాంస్కృతిక సంపద అని కొనియాడారు. గిరిజనుల ఆచారవ్యవహారాలు దేశ సాంస్కృతిక వైవిధ్యానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపును ఇస్తున్నాయని పేర్కొన్నారు.

**రాజ్యాంగ బద్ధ హక్కులు -- ఆత్మగౌరవ పరిరక్షణ**

గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం మరియు సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి అనిత స్పష్టం చేశారు. "గిరిజనుల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు వారికి రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక హక్కులను పరిరక్షించాల్సిన పూచీకత్తు ప్రభుత్వంపై ఉంది" అని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో విద్యా అవకాశాలను మరింతగా విస్తరించడంతో పాటు, గిరిజన యువతకు భవిష్యత్ అవసరాలకు తగినట్లుగా నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందించి, మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

**మౌలిక సదుపాయాల విస్తరణే ధ్యేయం**

గిరిజన గూడేలు, తండాల్లో నిరంతర రహదారి రవాణా, సురక్షిత తాగునీరు, విద్యుత్ సరఫరా మరియు నాణ్యమైన వైద్యం వంటి అత్యవసర మౌలిక వసతులను వేగవంతంగా మెరుగుపరుస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందించే ప్రతి అభివృద్ధి, సంక్షేమ ఫలం గిరిజన కుటుంబాలకు సమానంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. గిరిజనుల పురోగతి లేకుండా రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యం కాదని స్పష్టం చేసిన మంత్రి అనిత, వారి ఆచార సంప్రదాయాలను కాపాడుతూనే విద్య, ఉపాధి, సంక్షేమ రంగాల్లో వారిని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.

# ఘనంగా 'క్విట్ ఇండియా' దినోత్సవం

హైదరాబాద్ (రాజకీయ/జాతీయ విభాగం):భారత స్వాతంత్ర్య సంగ్రామంలో చిరస్మరణీయ ఘట్టమైన క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాంపల్లిలోని గాంధీ భవన్‌లో టీపీసీసీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ముఖ్య నేతలు శనివారం జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ముఖ్య నేతల సమక్షంలో జెండా ఆవిష్కరణ

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకాటి శ్రీహరి, టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ క్రికెటర్ మహమ్మద్ అజారుద్దీన్‌లతో పాటు ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో క్విట్ ఇండియా పోరాటం అత్యంత కీలక మలుపు అని కొనియాడారు. 1942లో మహాత్మా గాంధీ ఇచ్చిన "భారత్ విడిచి పో" పిలుపు కోట్లాదిమంది ప్రజలలో స్వేచ్ఛా స్ఫూర్తిని, స్వదేశీ భావనను బలంగా రగిల్చిందని గుర్తుచేశారు.

గాంధీ ట్రస్ట్ ప్రత్యేక చిత్ర ప్రదర్శన

అనంతరం గాంధీ భవ ప్రాంగణంలో గాంధీ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చారిత్రక ప్రదర్శనను మంత్రులు, నేతలు సందర్శించారు. స్వాతంత్ర్య పోరాటానికి సంబంధించిన అరుదైన ఫొటోలు, చారిత్రక పత్రాలు, ఉద్యమ మైలురాళ్లను ఆసక్తిగా పరిశీలించి నిర్వాహకులను ప్రశంసించారు. దేశ స్వేచ్ఛ కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల చరిత్రను, వారు పాటించిన విలువలను నేటి యువతకు, భావితరాలకు నిరంతరం చేరవేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

రాజ్యాంగ విలువల పరిరక్షణే ధ్యేయం

ప్రస్తుత సమాజంలో ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవడమే నాటి స్వాతంత్ర్య సమరయోధులకు ఇచ్చే నిజమైన నివాళి అని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు. స్వాతంత్ర్య ఉద్యమ మహోన్నత వారసత్వాన్ని గుండెల్లో పదిలపరుచుకుంటూ, జాతీయ సమైక్యత, లౌకికత్వం మరియు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ వివిధ విభాగాల నాయకులు, ఉపాధ్యక్షులు, కార్యకర్తలు విశేషంగా పాల్గొన్నారు.

# అడవులను కాపాడుకుంటూనే అభివృద్ధి సాధించాలి

హైదరాబాద్ (సంక్షేమ/విద్యా విభాగం):జల, జంగల్, జమీన్ ప్రాతిపదికన అడవులను కాపాడుకుంటూనే ఆదివాసీ సమాజం అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని బంజారా భవన్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి అధికారిక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గిరిజనుల రాజ్యాంగ బద్ధ హక్కులు, సంస్కృతి, భాషలు, సంప్రదాయాల పరిరక్షణతో పాటు వారి సామాజిక, ఆర్థిక వికాసానికి ప్రజా ప్రభుత్వం సంపూర్ణంగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

రూ. 18,745.16 కోట్లతో ప్రగతి ప్రణాళిక

ఈ సందర్భంగా మంత్రి వెల్లడిస్తూ.. 2026-27 ఆర్థిక సంవత్సరంలో గిరిజన సంక్షేమ రంగానికి ప్రభుత్వం రూ. 18,745.16 కోట్ల భారీ బడ్జెట్‌ను కేటాయించిందని తెలిపారు. ఏజెన్సీ, మైదాన ప్రాంతాల్లోని ప్రతి గిరిజన గ్రామానికి రహదారులు, తాగునీరు, నిరంతర విద్యుత్, సాగునీరు, నాణ్యమైన వైద్య వసతులతో పాటు డిజిటల్ ఉపాధి నైపుణ్యాలను చేరువ చేస్తున్నామని చెప్పారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని కొనియాడారు.

గిరిజన పిల్లలు విద్యా రంగంలో జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరుస్తున్నారని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. "ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తున్న 166 గిరిజన గురుకుల విద్యాసంస్థల్లో 83 వేల మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరు పదో తరగతి, ఇంటర్‌లలో మెరుగైన ఫలితాలే కాకుండా ఐఐటీ, ఎన్ఐటీ, నీట్ లాంటి జాతీయ పోటీ పరీక్షల్లో ప్రతిష్ఠాత్మక సీట్లు సాధించారు. రాబోయే రోజుల్లో గిరిజన విద్యాసంస్థల్లో కృత్రిమ మేధ, డిజిటల్ విద్య, రోబోటిక్స్ వంటి నూతన నైపుణ్యాలను మరింత విస్తరిస్తాం" అని వెల్లడించారు.

అటవీ ఉత్పత్తులకు లభించనున్న మార్కెటింగ్ వెలుగులు

అడవే గిరిజన జీవితానికి మాతృమూర్తి వంటిదని పేర్కొన్న మంత్రి, మన్యంలో లభించే తేనె, చింతపండు, మూలికా ఔషధాలకు విలువ జోడించి (ఋశ్రీబవ ాూఎుఅఱఅశీఅ) మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తామన్నారు. దీనివల్ల గిరిజన రైతులు, ముఖ్యంగా స్వయం ఉపాధి పొందే గిరిజన మహిళల రాబడి గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. అదేవిధంగా, హైదరాబాద్‌లో శరవేగంగా నిర్మిస్తున్న 'రాంజీగోండ్ గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియం' నైజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన అమరవీరుల చరిత్రను భావితరాలకు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సంతోష్ బి.ఎం., శాసనసభ్యులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, ఉన్నతాధికారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ చాటిన గిరిజన ప్రముఖులను, నీట్/ఐఐటీ విజేతలైన విద్యార్థులను మంత్రి ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రదర్శించిన ఆదివాసీల సాంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి.

# ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన యోధుడు కొమురం భీం : బొజ్జు పటేల్

**ఖానాపూర్ చౌరస్తాలో**
**కొమురం భీం విగ్రహానికి ఘన నివాళి**
**ఆదివాసీ నాయకులతో కలిసి నినాదాలు చేసిన ఎమ్మెల్యే..**

ఖానాపూర్, ఆగస్టు 09(ప్రజా ముద్ర న్యూస్) : ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖానాపూర్ మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద గల ఆదివాసీ పోరాట వీరుడు 'కొమురం భీం' విగ్రహానికి ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే, నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు వెడ్మ బొజ్జు పటేల్ ఘనంగా నివాళులర్పించారు. విగ్రహం వద్ద టెంకాయ కొట్టి, పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆదివాసీ నాయకులతో కలిసి ఉత్సాహంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ... ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, రక్షణ కోసం ఎందరో అమరవీరులు తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తుచేశారు. 'జల్, జంగల్, జమీన్' (నీరు, అడవి, నేల) నినాదంతో ఆదివాసీల హక్కుల సాధన కోసం నైజాం సర్కార్‌పై వీరోచితంగా పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు కొమురం భీం అని కొనియాడారు. వారి త్యాగాలు, ఆశయాలు నేటి తరానికి ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, ముఖ్య నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# కడెం ప్రాజెక్టు నీటిని రైతులు పొదుపుగా వినియోగించాలి : ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**కడెం ప్రాజెక్టు ఎడమ, కుడి కాలువలకు సాగునీరు విడుదల**
**రైతులను రెచ్చగొడుతున్న బీజేపీ, బీఆర్ఎస్ నేతలు**

కడెం, ఆగస్టు 09(ప్రజా ముద్ర న్యూస్) :
కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టు రైతులు లభ్యతలో ఉన్న సాగునీటిని ఎంతో పొదుపుగా వినియోగించుకోవాలని ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పిలుపునిచ్చారు. ఆదివారం నీటిపారుదల శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన కడెం ప్రాజెక్టు ఎడమ, కుడి ప్రధాన కాలువలకు ఆయకట్టు సాగునీటిని అధికారికంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం కారణంగా ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదవలేదని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఖరీఫ్ సీజన్‌లో రైతులు ముందస్తు ప్రణాళికతో పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. నీటి నిర్వహణపై ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించినట్లు గుర్తుచేశారు. అలాగే నీటి పంపిణీ విషయంలో ప్రతిపక్ష బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు అనవసర రాజకీయాలు చేస్తూ, రైతులను రెచ్చగొట్టే యత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రైతుల ప్రయోజనాలే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, రాజకీయ ప్రచారాలను నమ్మవద్దని ఆయన స్పష్టం చేశారు.



# జన్నారం మండలంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

**ఇందన్‌పల్లి నుండి జన్నారం వరకు భారీ బైక్ ర్యాలీ**
**కొమురం భీమ్, బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు ఘన నివాళులు**
**ఆదివాసుల హక్కులు, సంస్కృతి పరిరక్షణకు ఐక్యంగా సాగాలని పిలుపు**

జన్నారం, ఆగస్టు 09(ప్రజా ముద్ర న్యూస్) :మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. మండలంలోని (9) తెగలకు చెందిన ఆదివాసీ సంఘాల నాయకులు, మహిళలు, యువత భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వేడుకల్లో భాగంగా మొదటగా ఇందన్‌పల్లిలో అమరవీరుడు కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఇందన్‌పల్లి నుండి జన్నారం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ జన్నారం పట్టణానికి చేరుకున్న తర్వాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ముఖ్య నాయకులు ప్రపంచ ఆదివాసీ దినోత్సవ జెండాను ఆవిష్కరించి వేడుకలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకులు మాట్లాడుతూ... ఆదివాసుల హక్కులు, అస్తిత్వం, ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు మరియు జీవనోపాధి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఆదివాసీ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువకులు మరియు గిరిజన ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

అనంతపురం, లేపాక్షి టైమ్స్:విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం భారీ మొక్కల పెంపకం కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా ఎస్పీ పి. జగదీష్, ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీసు స్టేషన్లలో అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని పెద్ద ఎత్తున మొక్కలు నాటారు.?ఈ సందర్భంగా వివిధ పోలీసు స్టేషన్ల ఆవరణలు, పరిసర ప్రాంతాల్లో నీడనిచ్చేవి, ఫలాలనిచ్చే మొక్కలను నాటి, వాటికి నీళ్లు పోశారు. ?"ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతగా చేపట్టిన ఈ హరిత హారం కార్యక్రమం పోలీస్ స్టేషన్లకు నూతన శోభను ఇస్తుందని ఆయా పోలీసు అధికారులు తెలియ జేశారు. ?ఆయా కార్యక్రమాలలో జిల్లాలోని పలువురు సీఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జన్నారంలో ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మంచిర్యాల జిల్లా / జన్నారం, ఆగస్టు 09(ప్రజా ముద్ర న్యూస్) :** జన్నారం మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా, ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా జన్నారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి గణేష్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు,



కార్యకర్తల సమక్షంలో ఘనంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతగా పలు ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో యువజన కాంగ్రెస్ పాత్ర అత్యంత కీలకమైందని, యువత ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పీ సీ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

**జన్నారం, ఆగస్టు 09(ప్రజా ముద్ర న్యూస్) :**పొనకల్ సుందరయ్య నగర్ కాలనీకి చెందిన శనిగారపు మహేష్ ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందడం విచారకరమని, వారి కుటుంబానికి పీసీఆర్ (పూర్ణచంద్రరావు) ఫౌండేషన్ అండగా ఉంటుందని ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆదివారం రోజున మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఆయన, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ముడుగు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... కష్టాల్లో ఉన్న పేద కుటుంబాలను, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే పీసీఆర్ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి సమాజం అంతా అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు, సభ్యులు ఫజల్ ఖాన్, మున్వర్ అలీఖాన్, సులువ జనార్ధన్, ఇమ్రాన్, చింతల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజా ముద్ర
తెలుగు డిజిటల్ దినపత్రిక
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం!
సోమవారం 10-08-2026

# రోడ్డుపై పుట్టిన రోజు వేడుకలు, ప్రమాదకర బైక్ స్టంట్స్

## 9 మంది ఆకాతాయిల పై చర్యలు

## ముదిగుబ్బ, అర్బన్ సిఐ శివరాముడు



ముదిగుబ్బ, :రోడ్డుపై పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తూ బైక్ స్టంట్స్, ప్రజాశాంతికి భంగం కలిగించిన 9 మందిపై ముదిగుబ్బ పోలీసులు చట్టపరమైన కౌన్సిలింగ్ ఇచ్చారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, ముదిగుబ్బ పోలీసులు గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఇందుకూరు గ్రామానికి చెందిన కొంతమంది యువకులు పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తూ గట్టిగా కేకలు వేయడం, ఈలలు వేయడం, బైక్ స్టంట్స్ చేయడం, వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్న సమాచారం తో సంబంధిత 9మంది యువకులపై చట్టప్రకారం చర్యలు తీసుకున్నారు. రోడ్లపై అనుమతి లేకుండా వేడుకలు నిర్వహించడం, బైక్ స్టంట్స్ చేయడం, ప్రజలకు ఇబ్బందులు కలిగించడం, శాంతిభద్రతలకు భంగం కలిగించేలా వ్యవహా రించడం ఉపేక్షించమని ముదిగుబ్బ అర్బన్ సిఐ జి. శివరాముడు హెచ్చరించారు. ప్రజలు పండుగలు, వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, ప్రజాశాంతికి భంగం కలిగించే కార్యకలాపాలకు పాల్పడవద్దని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు గమనించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు

# తాడిమర్రి మనోజ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

తాడిమర్రి,:వైయస్సార్సీపి స్టేట్ యూత్ వింగ్ జనరల్ సెక్రటరీ తాడిమర్రి మనోజ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు, మనోజ్ కుమార్ రెడ్డి యువ సైన్యం ,ఆయన అభిమానులు కార్యకర్తలు ఆదివారం ఘనంగా నిర్వహించారు, మండల పరిధిలోని నార్సింపల్లి గ్రామంలో వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు, వారు మాట్లాడుతూ దానాలలో అన్నదానం గొప్పదని అన్నదానం పరబ్రహ్మ స్వరూపమని వృద్ధులకు అన్నదానం
కార్యక్రమం చేపట్టామని వారన్నారు, నిరుపేదలకు అన్నదానం చేయుటలో తాడిమర్రి మనోజ్ కుమార్ రెడ్డి వారి కుటుంబం ముందుం టుందని అందుకే వారి జన్మదినశీ సందర్భంగా ఈ సేవా కార్యక్రమం చేపట్టారని వారన్నారు, త్వరలోనే మరిన్ని సేవా కార్యక్రమాలు తాడిమర్రి మనోజ్ కుమార్ రెడ్డి చేపడతారని వారన్నారు ఈ కార్యక్రమంలో చింతకాయల రెడ్డప్ప, మారక శివానందరెడ్డి, రాజేష్, జిట్టా మల్లికార్జున,మారక వెంకటనారాయణరెడ్డి, తలారీ ప్రసాద్, రమేష్, వంశీ,ముసుగు రాఘవ, శివంపల్లి హరి, భార్గవ.పాల్గొన్నారు.

# మల్లాపల్లి వద్ద కంటైనర్ బొలెరో ఢీ

గోరంట్ల, :గోరంట్ల మండలం లోని మల్లాపల్లి వద్దగల మలుపు వద్ద కంటైనర్ మరియు బొలెరో వాహనం ఢీకొనడంతో డ్రైవర్ కు స్వల్ప గాయాలు కావడంతో పెను ప్రమాదం తప్పింది, పాలసముద్రం నుండి వస్తున్న కంటైనర్ వాహనం మరియు గోరంట్ల నుండి వస్తున్న బొలెరో వాహనంలో మల్లాపల్లిలోని మలుపు వద్ద ఢీకొనడంతో ఒక్క సారిగా వాహనాలు రోడ్డుకు అడ్డంగా నిలబడిపోవడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది, సమాచారం
అందుకున్న సిఐ బోయ శేఖర్ వెంటనే చేరుకొని జెసిబి ద్వారా వాహనాలను పక్కకు తరలించి ట్రాఫిక్కు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు, అయితే స్వల్ప గాయాలు కావడంతో ప్రాణాపాయం తప్పింది.



# మంథనిలో పక్షవాత బాధితుడికి రూ.లు 10 వేల ఆర్థిక సాయం అందజేత

పెద్దపల్లి జిల్లా / మంథని, ఆగస్టు 09(ప్రజా ముద్ర న్యూస్) :పెద్దపల్లి జిల్లా, మంథని మండలం, విలోచనవరం గ్రామానికి చెందిన కొండ రవి గత 7 ఏళ్లుగా పక్షవాతంతో మంచానికే పరిమితమై తీవ్ర అవస్థలు పడుతున్నారు. మెదడు నరాలు దెబ్బతినడంతో మానసికంగా చిన్నపిల్లాడిలా మారిన ఆయనను తల్లి, భార్య మరియు కుమార్తెలు అత్యంత కష్టమ్మీద సంరక్షిస్తున్నారు. ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న ఈ నిరుపేద కుటుంబ పరిస్థితిని తెలుసుకుని శ్రీ సీతారామ సేవా సమితి ఆదుకునేందుకు ముందుకు వచ్చింది. శ్రీ సీతారామ సేవా సమితి తరఫున రూ.లు 5,000, రామగుండం స్వచ్ఛంద సంస్థల ఐక్య వేదిక తరఫున రూ.లు 5,000 చొప్పున మొత్తం రూ.లు 10,000 ఆర్థిక సాయాన్ని ఆదివారం రోజున రవి కుటుంబ సభ్యులకు ప్రత్యక్షంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధులు గోలివాడ చంద్రకళ, కంది సుజాత, గాదం సరితలక్ష్మి, కొండు రమాదేవి, కంపెల సుశీల, కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ... సుదీర్ఘకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రవి కుటుంబాన్ని పోషించడం వారి కుటుంబ సభ్యులకు భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో ఉన్న దాతలు, దయాహృదయులు ముందుకు వచ్చి ఈ నిరుపేద కుటుంబానికి మరింత ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# జీడిపల్లీలో అంగరంగవైభవంగా ఉజ్జయిని మహాకాళి బోనాల ఉత్సవాలు

**మెదక్ జిల్లా / మనోహరాబాద్, ఆగస్టు 09(ప్రజా ముద్ర న్యూస్)** :మెదక్ జిల్లా, మనోహరాబాద్ మండలం, జీడిపల్లీ గ్రామంలో ఆదివారం గంగపుత్రుల ఆధ్వర్యంలో ఉజ్జయిని మహాకాళి బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలో భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో వేడుకలు నిర్వహించారు. గంగపుత్రుల ప్రతినిధులు జలపందిరి, మంగళ బోనాలతో గ్రామంలో అంగరంగవైభవంగా ఊరేగింపు చేపట్టారు. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, తంబళ్ల వాయిద్యాల నడుమ అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం గ్రామ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ పంపరి నగేష్ గంగపుత్రతో పాటు గౌటీ రవీ, గౌటీ రాజు, గౌటీ వీరేష్, పూస పెద్ద బాలేష్, గౌటీ విజయ్, హరీష్, గౌటీ అజయ్, పంపరి సాయి కుమార్, పంపరి సిద్ధార్థ్, పూస చిన్న బాలేష్, పూస బాలకృష్ణ, పూస మహేష్, పూస నరేష్, పూస శ్యామ్, పూస రాగువిర్, పంపరి శంకర్, గౌటీ చిన్న నాగరాజు, గౌటీ నర్సింగ్, గౌటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.







# డిఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు

## విద్యాశాఖామంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి

## ఇసుక, మద్యం, పెట్రోల్ ,డీజిల్ లో భారీగా కోట్లు కొల్లగొడుతున్న మంత్రి సవిత

## ర్యాలీ కార్యక్రమంలో మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్

గోరంట్ల, :రాష్ట్ర వ్యాప్తంగా డిఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలు, అవకత వకలపై సిబిఐతో సమగ్ర విచారణ జరిపించాలని, డిఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు తాము పోరాటం కొనసాగిస్తామని సత్యసాయి జిల్లా వైకాపా అధ్యక్షులురాలు, మాజి మంత్రి ఉషశ్రీ తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. డిఎస్సీ అక్రమాలపై వైకాపా ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ మాట్లాడుతూ.. డిఎస్సీలో జరిగిన అవకతవకలపై బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. డిఎస్సీ రాత పరీక్షల ద్వారా ఉద్యోగం సాధించాలని ఎన్నో ఏళ్లుగా రాత్రి పగలు కష్టపడి చదివిన నిరుద్యోగ యువత భవిష్యత్తో ప్రభుత్వ చెలగాటం
ఆడిందని దుయ్య బట్టారు. ప్రభుత్వం ఇలా బరితెగించి అక్రమాలకు పాల్పడి అర్హులైన అభ్యర్థులకు అన్యాయం చేయడం దారుణమని స్పష్టీకరించారు. డిఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలు, అవకతవ కలపై ఎలాంటి అనుమానాలకు అవకాశం ఇవ్వకుండా సిబిఐతో సమగ్రంగా దర్యాప్తు జరిపించాలని పునరుద్ఘాటించారు. నిరుద్యోగ యువత ఆవేదనను అర్థం చేసుకుని అర్హత ఉన్న ప్రతి డిఎస్సీ అభ్యర్థికి న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యువతను మోసం చేయడం, భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మార్చడం ఏమాత్రం సమర్థనీయం కాదని గుర్తు చేశారు. వీరికి న్యాయం జరిపి బాధ్యులపై చర్యలు తీసుకునేవరకు తమ పోరాటం ఆగదని పునరుద్ఘాటించారు. అర్హత ఉన్న ప్రతి అభ్యర్థికి వైకాపా ఎల్లపుడూ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. అదే విధంగా విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన నిరుద్యోగ భృతి హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని గుమ్మయ్యగారిపల్లి కూడళి నుంచి బస్టాండు మీదుగా.. పట్టణ ప్రధాన రహదారి గుండా కదిరి రోడ్డులోని పెట్రోల్ బంక్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు.అలాగే మంత్రి సవిత పెట్రోల్, డీజిల్, ఇసుక, మద్యం లో భారీగా అక్రమాలకు పాల్పడుతూ కోట్లు కొలగొడుతోందని మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ ఘాటుగా విమర్శించారు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఇష్టారాజ్యంగా విమర్శలు చేయడం స్థాయి కాదన్నారు, వైసిపి నుండి టీడీపీ లో చేరిన సుబ్బారెడ్డి, మరియు నాగే నాయక్ లు చేసిన అక్రమాలు పై వైసీపీ అధికారంలోకి రాగానే విచారణ చేస్తామన్నారు, వైసీపీ పార్టీ అధికారం లోకి రావడం ఖాయమని, పోలీసులు కూడా వైసిపి నేతలపై అక్రమ కేసులు పెట్టడం,భయపెట్టడం జరుగుతుందని, అలాంటి వారికి కచ్చితంగా విచారణలు జరుగుతాయ న్నారు, అలాగే బస్టాండ్ సర్కిల్ నుంచి భారత్ పెట్రోల్ బంక్ వరకు ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటేష్, పట్టణ కన్వీనర్ మేదర శంకర్, జిల్లా ప్రచార కార్యదర్శి పాల సముద్రం ఫక్రుద్దిన్ సాబ్ , రఘురామి రెడ్డి, బాలన్న గారి రామ కృష్ణారెడ్డి, ఎస్టీ సెల్ నాయకులు పెడపల్లి శ్రీనివాస నాయక్, గంపల రమణా రెడ్డి, జడ్పీటీసీ జయరామ్ నాయక్, ఎంపిపి ప్రమీల మూర్తి, మాజీ సర్పంచ్ లు శ్రీనివాస రెడ్డి, రవీంద్ర రెడ్డి, ఆంజనేయులు, ముసలి రెడ్డి, హరినాథ్ రెడ్డి, శ్రీరాములు, వాసు నాయక్, మాజీ ఉప సర్పంచ్ రాజారెడ్డి, మాజీ వార్డు సభ్యులు సుబహాన్, శ్రీనివాసులు, సురేష్ రెడ్డి, మిలట్రీ భాషా, ప్రతాప్ సింగ్,సురేష్ రెడ్డి, బాబావలి,రామిరెడ్డి, రాజారెడ్డి, రిజ్వాన్, గోవింద రెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# శివారాధనకు పవిత్ర సమయం

హైదరాబాద్ ఆగస్టు 09 : హిందూ సంప్రదాయంలో శ్రావణ మాసానికి అత్యంత విశిష్ట స్థానం ఉంది. ముఖ్యంగా ఈ నెలలో వచ్చే సోమవారాలు శివారాధనకు అత్యంత పవిత్రమైనవిగా భావిస్తారు. శ్రావణ సోమవారం సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న శివాలయాలు భక్తులతో కిటకిటలాడుతాయి. పరమేశ్వరుడికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, రుద్రపారాయణాలు నిర్వహిస్తూ భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందుతారు. శ్రావణ మాసంలో శివుడిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే కోరుకున్న కోరికలు నెరవేరుతాయని విశ్వాసం. పురాణాల ప్రకారం శ్రావణ మాసం దేవాదిదేవుడైన శివునికి అత్యంత ప్రీతికరమైన కాలంగా పేర్కొనబడింది. సముద్ర మథనం సమయంలో వెలువడిన హాలాహల విషాన్ని శివుడు తన కంఠంలో నిలుపుకున్న సందర్భాన్ని స్మరించుకుంటూ ఈ మాసంలో ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని పండితులు చెబుతున్నారు. అందువల్ల శ్రావణ సోమవారాల్లో శివలింగానికి జలాభిషేకం, పాలాభిషేకం, బిల్వదళార్చన చేయడం విశేష ఫలితాలను ఇస్తుందని భక్తుల నమ్మకం.

శ్రావణ సోమవారం రోజున అనేక మంది ఉపవాస దీక్షలను పాటిస్తారు. ఉదయం స్నానమాచరించి ఆలయాలకు వెళ్లి శివుని దర్శించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోంది. కొందరు రోజు పొడవునా నిరాహార దీక్ష చేపడితే, మరికొందరు పండ్లు లేదా అల్పాహారంతో ఉపవాసాన్ని కొనసాగిస్తారు. భక్తితో చేసిన వ్రతం మనోనిగ్రహాన్ని పెంపొందించడమే కాకుండా ఆధ్యాత్మిక చైతన్యాన్ని కూడా కలిగిస్తుందని పెద్దలు చెబుతుంటారు. దేశంలోని ప్రసిద్ధ శైవక్షేత్రాల్లో శ్రావణ సోమవారం సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేపడతారు. శ్రీశైలం, కాశీ, కేదారనాథ్, సోమనాథ్ వంటి ప్రముఖ దేవాలయాల్లో వేలాది మంది భక్తులు తరలివస్తారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని వేములవాడ, కాళేశ్వరం, శ్రీశైలం, కీసరగుట్ట వంటి ఆలయాలు కూడా భక్తజనంతో నిండిపోతాయి. తెల్లవారుజాము నుంచే క్యూలైన్లలో నిలబడి శివుని దర్శించుకోవడం భక్తుల ఆచారంగా మారింది.

శ్రావణ మాసం కేవలం పూజలకు మాత్రమే పరిమితం కాదు. కుటుంబ సభ్యుల మధ్య ఆధ్యాత్మిక భావనలను పెంపొందించే సమయంగా కూడా భావిస్తారు. ఇళ్లలో శివపూజలు నిర్వహించడం, శివపురాణం, రుద్రం, మహామృత్యుంజయ మంత్రాల పారాయణం చేయడం అనేక ప్రాంతాల్లో కనిపించే సంప్రదాయం. పిల్లలకు ధార్మిక విలువలను తెలియజేసే అవకాశంగా కూడా ఈ కాలాన్ని వినియోగించుకుంటారు. మహిళలు శ్రావణ సోమవారాలను ప్రత్యేక భక్తితో ఆచరిస్తారు. కుటుంబ సౌఖ్యం, భర్త ఆయురారోగ్యాలు, సంతాన శ్రేయస్సు కోసం శివపార్వతులను ప్రార్థిస్తారు. అవివాహిత యువతులు మంచి వరుడు లభించాలని శ్రద్ధగా వ్రతాలు నిర్వహిస్తారు. ఈ విశ్వాసాలు తరతరాలుగా కొనసాగుతూ భారతీయ కుటుంబ వ్యవస్థలో భాగంగా మారాయి.



శ్రావణ మాసంలో ప్రకృతి కూడా ప్రత్యేక అందాలను సంతరించుకుంటుంది. వర్షాకాలం కారణంగా చెట్లు, మొక్కలు పచ్చదనంతో కళకళలాడుతాయి. ప్రకృతి సోయగాల మధ్య ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరగడం భక్తులకు మరింత ప్రశాంతతను అందిస్తుంది. ప్రకృతి, భక్తి, సంస్కృతి ఒకే వేదికపై కలిసే అరుదైన కాలంగా శ్రావణాన్ని వర్ణిస్తారు. ఆధునిక జీవనశైలిలో ఒత్తిడులు పెరుగుతున్న నేపథ్యంలో శ్రావణ సోమవారాలు మానసిక ప్రశాంతతకు మార్గం చూపుతున్నాయి. ఆలయ దర్శనాలు, మంత్రపఠనం, ధ్యానం వంటి కార్యక్రమాలు మనస్సుకు ప్రశాంతతను అందిస్తాయి. కొంతసేపు అయినా ఆధ్యాత్మిక చింతనలో గడపడం ద్వారా జీవితంలో సానుకూల మార్పులు వస్తాయని అనేక మంది విశ్వసిస్తున్నారు.

సామాజికంగా కూడా శ్రావణ సోమవారాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ఆలయాల వద్ద అన్నదానాలు, సేవా కార్యక్రమాలు, భక్తి గీతాల కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. సమాజంలో ఐక్యత, పరస్పర సహకారం, సేవాభావాన్ని పెంపొందించడంలో ఇవి దోహదపడుతున్నాయి. ధర్మం అనేది కేవలం పూజలకే పరిమితం కాదని, సేవ కూడా అందులో భాగమేనని ఈ కార్యక్రమాలు తెలియజేస్తున్నాయి. శ్రావణ సోమవారం భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తోంది. భక్తి, నియమం, విశ్వాసం, సేవాభావం వంటి విలువలను గుర్తు చేసే ఈ పవిత్ర దినం లక్షలాది మంది జీవితాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించింది. కాలం మారినా శివారాధన పట్ల ప్రజల్లో ఉన్న భక్తి ఏమాత్రం తగ్గకపోవడం భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని చాటుతోంది. శ్రావణ సోమవారాలు భక్తులను ఆధ్యాత్మిక మార్గంలో నడిపిస్తూ జీవితానికి కొత్త ఉత్సాహాన్ని అందిస్తున్నాయి.

# ప్రత్యామ్నాయ ఇంధనాల అవసరం

ఢిల్లీ ఆగస్టు 09 : ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 10న అంతర్జాతీయ బయోడీజిల్ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. సంప్రదాయ శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా పర్యావరణహిత ఇంధనాల వినియోగాన్ని ప్రోత్సహించడం ఈ దినోత్సవం ప్రధాన లక్ష్యం. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, ఇంధన వనరుల క్షీణత వంటి సమస్యల నేపథ్యంలో బయోడీజిల్ ప్రాధాన్యం రోజురోజుకూ పెరుగుతోంది. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించడంలో ఈ ప్రత్యామ్నాయ ఇంధనాలు కీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు పేర్కొంటున్నారు. బయోడీజిల్ అనేది మొక్కల నూనెలు, వాడిన వంట నూనెలు, జంతు కొవ్వులు వంటి సహజ వనరుల నుంచి తయారయ్యే ఇంధనం. ఇది సాధారణ డీజిల్‌కు ప్రత్యామ్నాయంగా ఉపయోగించవచ్చు. బయోడీజిల్ వినియోగం వల్ల వాతావరణంలోకి విడుదలయ్యే హానికర వాయువుల పరిమాణం తగ్గుతుంది. అందువల్ల గాలి కాలుష్య నియంత్రణలో ఇది సమర్థవంతమైన పరిష్కారంగా గుర్తింపు పొందుతోంది. అనేక దేశాలు ఇప్పటికే బయోడీజిల్ వినియోగాన్ని ప్రోత్సహించే విధానాలను అమలు చేస్తున్నాయి.

ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఇంధన అవసరాలు దేశాల ఆర్థిక వ్యవస్థలపై భారంగా మారుతున్నాయి. ముఖ్యంగా చమురు దిగుమతులపై ఆధారపడే దేశాలు భారీ విదేశీ మారకద్రవ్యాన్ని వెచ్చించాల్సి వస్తోంది. ఈ పరిస్థితుల్లో దేశీయంగా ఉత్పత్తి చేయగలిగే బయోడీజిల్ వంటి ప్రత్యామ్నాయ ఇంధనాలు ఆర్థిక పరంగా కూడా ప్రయోజనకరంగా మారుతున్నాయి. దిగుమతులపై ఆధారాన్ని తగ్గించడంతో పాటు ఇంధన భద్రతను పెంచడంలో బయోడీజిల్ ఉపయోగపడుతోంది. వాతావరణ మార్పులు ప్రపంచ దేశాలకు ప్రధాన సవాలుగా మారాయి. కార్బన్ ఉద్గారాల పెరుగుదల వల్ల భూతాపం తీవ్రరూపం దాల్చుతోంది. వరదలు, కరువులు, తుపానులు, ఉష్ణోగ్రతల పెరుగుదల వంటి పరిణామాలు తరచూ కనిపిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో తక్కువ కాలుష్యాన్ని విడుదల చేసే బయోడీజిల్ వినియోగం పర్యావరణ పరిరక్షణకు కీలకంగా మారింది. పునరుత్పాదక వనరుల నుంచి తయారయ్యే ఈ ఇంధనం హరిత గృహ వాయువుల ఉద్గారాలను తగ్గించడంలో సహాయపడుతోంది.

భారతదేశంలో కూడా బయోడీజిల్ ఉత్పత్తి, వినియోగానికి ప్రాధాన్యం పెరుగుతోంది. కేంద్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఇంధనాల ప్రోత్సాహానికి పలు కార్యక్రమాలను అమలు చేస్తోంది. వాడిన వంట నూనెల సేకరణ, బయోడీజిల్ తయారీ కేంద్రాల ఏర్పాటు, పరిశోధనలకు ప్రోత్సాహం వంటి చర్యలు చేపడుతోంది. భవిష్యత్తులో రవాణా రంగంలో బయోడీజిల్ వినియోగం మరింత విస్తరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. బయోడీజిల్ రంగం రైతులకు కూడా కొత్త అవకాశాలను అందిస్తోంది. బయోడీజిల్ తయారికి ఉపయోగపడే మొక్కల సాగు ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంది. పంటల వైవిధ్యీకరణకు ఇది దోహదపడుతుంది. వ్యవసాయ ఆధారిత గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపునివ్వడంలో బయోడీజిల్ పరిశ్రమ ఉపయోగకరంగా మారవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కూడా పెరిగే అవకాశం ఉంది.




పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న వాహనాల సంఖ్య గాలి కాలుష్యాన్ని తీవ్రతరం చేస్తోంది. డీజిల్, పెట్రోల్ ఆధారిత వాహనాల నుంచి వెలువడే పొగ ఆరోగ్య సమస్యలకు కారణమవుతోంది. శ్వాసకోశ వ్యాధులు, గుండె సంబంధిత సమస్యలు పెరుగుతున్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బయోడీజిల్ వినియోగం కాలుష్య నియంత్రణకు కొంత మేర ఉపశమనం కలిగించగలదని భావిస్తున్నారు. అయితే బయోడీజిల్ రంగం ఎదుగుదలకు కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. ఉత్పత్తి వ్యయాలు, ముడి పదార్థాల లభ్యత, నిల్వ సదుపాయాలు, సాంకేతిక పరిజ్ఞానం వంటి అంశాల్లో మరింత పురోగతి అవసరం. పరిశోధనలు, పెట్టుబడులు పెరిగితే బయోడీజిల్ ఉత్పత్తి సామర్థ్యం మరింత మెరుగుపడే అవకాశం ఉంది. ప్రభుత్వాలు, పరిశ్రమలు, శాస్త్రవేత్తలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉంది.

ప్రపంచవ్యాప్తంగా హరిత ఇంధనాల వైపు అడుగులు వేస్తున్న ఈ సమయంలో ప్రజల్లో అవగాహన పెంపొందించడం కూడా ఎంతో ముఖ్యం. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర ఉందనే భావన బలపడాలి. ప్రత్యామ్నాయ ఇంధనాల వినియోగానికి ప్రజలు సహకరిస్తే స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల సాధన సులభమవుతుంది. భవిష్యత్తు తరాలకు పరిశుభ్రమైన భూమిని అందించడంలో ఇది కీలక అడుగుగా నిలుస్తుంది. అంతర్జాతీయ బయోడీజిల్ దినోత్సవం కేవలం ఒక ప్రత్యేక దినం మాత్రమే కాదు. ఇంధన రంగంలో మార్పు అవసరాన్ని గుర్తుచేసే సందర్భం. ప్రకృతి వనరులను సంరక్షిస్తూ అభివృద్ధిని కొనసాగించాలంటే పర్యావరణహిత ఇంధనాల వినియోగం తప్పనిసరి. బయోడీజిల్ వంటి ప్రత్యామ్నాయ ఇంధనాలు ఆర్థికాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ఇంధన భద్రత అనే మూడు ముఖ్య లక్ష్యాలను ఒకేసారి సాధించగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. అందుకే హరిత భవిష్యత్తు కోసం బయోడీజిల్ వినియోగాన్ని మరింత విస్తరించాల్సిన అవసరం ఉంది.

# సింహాల సంరక్షణే సమాజ బాధ్యత



డెస్క్, ఆగస్టు 09 : ప్రపంచ సింహ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఆగస్టు 10న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. అడవుల రాజుగా గుర్తింపు పొందిన సింహాల సంరక్షణ అవసరాన్ని ప్రజలకు తెలియజేయడం, వాటి ప్రాముఖ్యతపై అవగాహన పెంచడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం. ప్రకృతి సమతుల్యతను కాపాడడంలో సింహాలు పోషించే పాత్ర అత్యంత కీలకమైనది. ఆహార గొలుసులో అగ్రస్థానంలో ఉండే ఈ జంతువులు అడవుల ఆరోగ్యాన్ని ప్రతిబింబించే జీవులుగా పరిగణించబడుతున్నాయి. సింహం కేవలం ఒక వన్యప్రాణి మాత్రమే కాదు, శక్తి, ధైర్యం, నాయకత్వానికి ప్రతీకగా ప్రపంచవ్యాప్తంగా గౌరవించబడుతోంది. అనేక దేశాల జాతీయ చిహ్నాల్లో, పురాణాల్లో, చరిత్రలో సింహానికి ప్రత్యేక స్థానం ఉంది. శతాబ్దాలుగా మనిషి సంస్కృతిలో భాగంగా నిలిచిన ఈ జీవి ప్రకృతిలో కూడా అత్యంత కీలకమైన స్థానాన్ని కలిగి ఉంది. అందుకే సింహాల పరిరక్షణను ప్రపంచ దేశాలు ప్రాధాన్య అంశంగా భావిస్తున్నాయి.

అడవుల్లో సింహాలు ఉండటం వల్ల ఇతర జంతువుల జనాభా సహజసిద్ధంగా నియంత్రణలో ఉంటుంది. జింకలు, అడవి పందులు, ఇతర శాకాహార జంతువుల సంఖ్య అధికమైతే అడవులలోని మొక్కలు, చెట్లు తీవ్ర ఒత్తిడికి గురవుతాయి. సింహాలు వాటి సంఖ్యను సమతుల్యం చేస్తూ ప్రకృతి వ్యవస్థను కాపాడుతాయి. అందువల్ల సింహాలు లేకుండా అడవుల ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని పర్యావరణ నిపుణులు పేర్కొంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా సింహాల సంఖ్య గత కొన్ని దశాబ్దాలుగా తగ్గుముఖం పట్టడం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా ఆఫ్రికా ఖండంలోని అనేక ప్రాంతాల్లో సింహాల నివాసాలు క్రమంగా క్షీణిస్తున్నాయి. అడవుల నరికివేత, జనాభా విస్తరణ, వ్యవసాయ భూముల పెరుగుదల వంటి కారణాల వల్ల వాటి సహజ ఆవాసాలు నశిస్తున్నాయి. దీంతో సింహాలు ఆహారం కోసం మానవ నివాస ప్రాంతాలకు చేరుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

అక్రమ వేట కూడా సింహాల ఉనికికి పెద్ద ముప్పుగా మారింది. కొన్ని ప్రాంతాల్లో సింహాల చర్మం, ఎముకలు, ఇతర అవయవాల కోసం వేట కొనసాగుతూనే ఉంది. చట్టాలు కఠినంగా ఉన్నప్పటికీ అక్రమ వేటగాళ్లు వివిధ మార్గాల్లో ఈ నేరాలకు పాల్పడుతున్నారు. దీనివల్ల సింహాల జనాభా పునరుత్పత్తి సామర్థ్యంపై కూడా ప్రభావం పడుతోంది. భారతదేశంలో ఆసియా సింహాలు ప్రధానంగా గుజరాత్ రాష్ట్రంలోని గిర్ అటవీ ప్రాంతంలో మాత్రమే కనిపిస్తాయి. ఒక దశలో అంతరించిపోతాయనే భయాలు వ్యక్తమైనప్పటికీ ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక సంరక్షణ చర్యల వల్ల వాటి సంఖ్య గణనీయంగా పెరిగింది. అటవీ శాఖ, వన్యప్రాణి నిపుణులు, స్థానిక ప్రజల సహకారంతో గిర్ ప్రాంతం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. అయినప్పటికీ ఒకే ప్రాంతంలో అధిక సంఖ్యలో సింహాలు ఉండటం కొత్త సవాళ్లను సృష్టిస్తోంది.

వాతావరణ మార్పులు కూడా సింహాల భవిష్యత్తుపై ప్రభావం చూపుతున్నాయి. ఉష్ణోగ్రతల పెరుగుదల, నీటి వనరుల కొరత, ప్రకృతి వైపరీత్యాలు వంటి అంశాలు వాటి జీవన విధానాన్ని ప్రభావితం చేస్తున్నాయి. అడవుల్లో నీటి కొరత ఏర్పడితే సింహాలు ఎక్కువ దూరాలు ప్రయాణించాల్సి వస్తుంది. ఇది ఇతర జంతువులతో పాటు మానవులతో ఘర్షణలకు దారితీసే అవకాశం పెంచుతోంది. సింహాల సంరక్షణలో స్థానిక ప్రజల పాత్ర అత్యంత కీలకం. అడవులకు సమీప ప్రాంతాల్లో నివసించే ప్రజలు వన్యప్రాణుల ప్రాముఖ్యతను అర్థం చేసుకుని సహకరిస్తే సంరక్షణ కార్యక్రమాలు మరింత విజయవంతమవుతాయి. ప్రభుత్వాలు కూడా నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందించడం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో సానుకూల దృక్పథాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉంది.

ప్రపంచవ్యాప్తంగా అనేక సంస్థలు సింహాల పరిరక్షణ కోసం కృషి చేస్తున్నాయి. అడవుల పునరుద్ధరణ, వేట నియంత్రణ, పరిశోధనలు, ప్రజల్లో అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను చేపడుతున్నాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సింహాల సంచారాన్ని పర్యవేక్షించడం, ఆరోగ్య పరిస్థితులను గమనించడం ద్వారా వాటి సంరక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. ప్రపంచ సింహ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ ప్రకృతి సంరక్షణ పట్ల తమ బాధ్యతను గుర్తించాలి. సింహాలను కాపాడటం అంటే అడవులను కాపాడటం, అడవులను కాపాడటం అంటే భూమిపై జీవ వైవిధ్యాన్ని రక్షించడం. భవిష్యత్ తరాలు కూడా అడవుల్లో సింహాల గర్జనను వినేలా చేయాలంటే ప్రభుత్వాలు, సంస్థలు, ప్రజలు కలిసి సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. సింహాల సంరక్షణ ద్వారా ప్రకృతి సమతుల్యతను కాపాడుతూ పర్యావరణానికి భద్రమైన భవిష్యత్తును అందించవచ్చు.

# డేటింగ్ యాప్‌ల ముసుగులో మోసాల ముప్పు

తిరుపతి ఆగస్టు 9 : డిజిటల్ యుగంలో డేటింగ్ యాప్‌లు, సామాజిక మాధ్యమాలు కొత్త పరిచయాలకు వేదికలుగా మారుతున్నప్పటికీ, వాటి ముసుగులో జరుగుతున్న మోసాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల ఉత్తరప్రదేశ్‌లో వెలుగులోకి వచ్చిన ఘటనలో పల్లవి సింగ్ రాజ్‌పుత్ అనే మహిళ డేటింగ్ యాప్‌ల ద్వారా పురుషులతో పరిచయాలు పెంచుకుని, వ్యక్తిగత ఫొటోలు, వీడియోలను అడ్డం పెట్టుకుని కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు ఆరోపణలు రావడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. సైబర్ నేరగాళ్లు ఇప్పుడు కొత్త పద్ధతులతో అమాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారు. మొదట స్నేహం పేరుతో నమ్మకం సంపాదించి, తర్వాత వ్యక్తిగత సమాచారాన్ని సేకరించడం, రహస్యంగా చిత్రాలు లేదా వీడియోలు రికార్డు చేయడం, అనంతరం వాటిని బహిర్గతం చేస్తామని బెదిరిస్తూ డబ్బులు డిమాండ్ చేయడం వంటి ఘటనలు పెరుగుతున్నాయి. పరువు నష్టం భయంతో చాలామంది బాధితులు ఫిర్యాదు చేయకుండా మౌనంగా డబ్బులు చెల్లిస్తున్నట్లు పోలీసులు చెబుతున్నారు.

ముఖ్యంగా డేటింగ్ యాప్‌లు, సామాజిక మాధ్యమాల్లో పరిచయమైన వ్యక్తుల గురించి పూర్తి అవగాహన లేకుండానే వ్యక్తిగత వివరాలు, కుటుంబ సమాచారం, బ్యాంకు వివరాలు లేదా వ్యక్తిగత ఫొటోలు పంచుకోవడం ప్రమాదకరంగా మారుతోంది. ఒక్కసారి సమాచారం నేరగాళ్ల చేతికి చేరితే దానిని బ్లాక్‌మెయిలింగ్‌కు ఉపయోగించే అవకాశాలు అధికంగా ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇటీవలి కాలంలో దేశంలోని పలు రాష్ట్రాల్లో ఇలాంటి కేసులు నమోదవుతున్నాయి. నకిలీ పేర్లు, తప్పుడు గుర్తింపులతో పరిచయాలు పెంచుకుని మోసాలకు పాల్పడే ముఠాలు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ కొత్త కొత్త మార్గాలు అనుసరిస్తున్నాయి. యువతతో పాటు ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, వృత్తి నిపుణులు కూడా ఈ ఉచ్చుల్లో చిక్కుకుంటున్న ఘటనలు నమోదవుతున్నాయి.



సందేహాస్పదంగా ప్రవర్తించే వ్యక్తులు డబ్బులు అడిగినా, బెదిరింపులకు పాల్పడినా వెంటనే పోలీసులను లేదా సైబర్ క్రైమ్ విభాగాన్ని సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు. భయపడి డబ్బులు చెల్లించడం సమస్యను మరింత తీవ్రతరం చేస్తుందని చెబుతున్నారు. సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించుకోవడం, వ్యక్తిగత సమాచారాన్ని రక్షించుకోవడం అత్యంత అవసరమని పేర్కొంటున్నారు. సాంకేతికతను వినియోగించే ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. అపరిచితులతో వ్యక్తిగత విషయాలు పంచుకోకుండా, ఆన్‌లైన్ పరిచయాల విషయంలో జాగ్రత్తగా వ్యవహరిస్తే ఇలాంటి మోసాల బారిన పడకుండా ఉండవచ్చని చెబుతున్నారు. డిజిటల్ ప్రపంచంలో జాగ్రత్తే ఉత్తమ రక్షణ అని హెచ్చరిస్తున్నారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**ఆగస్టు 10వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ**

**రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలి**

**జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



అనంతపురం, :మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమా చారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవఎశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయా లలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు, ఆగస్టు 10వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించ డం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9:00 నుండి నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. సోమవారం ఉదయం 9:00 నుండి పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ డేను నిర్వహించడం జరుగు తుందన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అంద జేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాల న్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోమవారం ఉదయం 9:00 నుండి పూర్తి అయ్యే వరకు డివిజన్, మండల మరియు ఎస్.జి.ఎస్.డబ్ల్యూ స్థాయిలలో పి.జి.ఆర్.ఎస్. గ్రీవెన్స్ డేను నిర్వహించాలని ఆర్.డి.ఓలు, తహసీల్దార్లు మరియు పి.డి.ఓలకు సూచించారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక'ను సద్వినియోగం చేసుకోండి

**ర్డీవో రామభూపాల్ రెడ్డి పిలుపు**



ధర్మవరం, :-ధర్మవరం రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక'ను సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో రామభూపాల్ రెడ్డి తెలిపారు.
జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు నేడు --- ఆగస్టు 10వ తేదీ, సోమవారం ఉదయం 10:00 గంటల నుండిధర్మవరం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు.ధర్మవరం డివిజన్ పరిధిలోని 7 మండలాలు (ధర్మవరం టౌన్, ధర్మవరం రూరల్, బత్తలపల్లి, ముదిగుబ్బ, తాడిమర్రి, చెన్నే కొత్తపల్లి, రామగిరి, కనగానపల్లి) ప్రజలు తమ వ్యక్తిగత, లేదా ఇతర ప్రజా సమస్యలపై వినతులు సమర్పించవచ్చు. తీసుకురావాల్సిన పత్రాలు: అర్జీలు అందజేసే బాధితులు/ప్రజలు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్, పూర్తి చిరునామా కలిగి ఉండాలి. తహసీల్దార్ కార్యాలయాల్లో కూడా: డివిజన్ కేంద్రానికే కాకుండా, సంబంధిత 7 మండలాల తహసీల్దార్ ( ఎమ్మార్వో) కార్యాలయాల్లో కూడా ప్రజలు తమ సమస్యలపై అర్జీలను అందజేయవచ్చని స్పష్టం చేశారు.
అధికారులందరూ హాజరుకావాలి:
ఈ పరిష్కార వేదికకు ధర్మవరం రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆర్డీవో ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. కావున డివిజన్ పరిధిలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

# ఫ్యామిలీ కౌన్సిలింగ్ తో నాగారెడ్డి దంపతులను ఏకం చేసిన డిఎస్పి జగన్నాథరావు

**డిఎస్పి ఆధ్వర్యంలో ఫ్యామిలీ కౌన్సిలింగ్ విజయవంతం**

**ప్రత్యేక చొరవ చూపిన రూరల్ సీఐ సునీత మరియు పట్నం ఎస్సై మహమ్మద్ అర్షద్ కు అభినందనలు**




ముదిగుబ్బ, :ధర్మవరం డీఎస్పీ జగన్నాధ రావు నిర్వహించిన ప్రత్యేక ఫ్యామిలీ కౌన్సిలింగ్ ద్వారా ముదిగుబ్బ మండలం, నాగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన దంపతులు ఒకట య్యారు, వివరాలు ఇలా, ఇటీవల డిఎస్పి ముదిగుబ్బ మండలం వ్యాప్తంగా పలు గ్రామాల్లో పర్యటించిన విషయం తెలిసిందే. పర్యటనలో భాగంగా నాగారెడ్డిపల్లికి వెళ్లగా స్థానిక మహిళ అశ్విని తన భర్త శ్రీనివాసులతో పలు కారణాల రిత్యా విడాకులు తీసుకోవడం జరిగిందని, కానీ తనకు వైవాహిక జీవితం తిరిగి ప్రసాదించాలని కోరగా స్పందించిన డిఎస్పి జగన్నాథరావు, ముదిగుబ్బ మండల రూరల్ సి ఐ. సునీత, మరియు పట్నం ఎస్ఐ మహమ్మద్ అర్షద్ లను మహిళ అశ్విని భర్త శ్రీనివాసులను వెంటనే పిలిపించి మాట్లాడాలని ఒకవేళ అతను కూడా అశ్విని పట్ల సుముఖంగా ఉంటే వెంటనే ఫ్యామిలీ కౌన్సిలింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అశ్విని భర్త శ్రీనివాసులు బెంగళూరులో ఉండగా ఎస్సై మహమ్మద్ అర్షద్ మరియు సిఐ సునీతలు ఫోన్ లైన్ ద్వారా సంప్రదించి విచారించగా, అతడు కూడా అశ్విని పట్ల ప్రేమ, వైవాహిక జీవితానికి అంగీ కరించాడు. దీంతో అశ్విని మరియు శ్రీనివాసులు కుటుంబాలను ధర్మవరం డిఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఫ్యామిలీ కౌన్సిలింగ్ ఏర్పాటు చేశారు. డిఎస్పీ జగన్నాధ రావు, కుటుంబ జీవితం, దాని ఉన్నత విలువలు, సమాజం లో వ్యవహిక బంధానికి గల గౌరవం ఇలా చాలా ఓర్పు, సహనం తో వివరించి, వారి క్షణికావేశాలను, తప్పులను ఒకరికొకరు క్షమించుకునేలా చేసి, దాంపత్య జీవితం తిరిగి ప్రారంభిస్తే ఇరువురికి మంచిదని సూచించగా, అశ్విని మరియు శ్రీనివాసులు అంగీక రించడం తో రెండు పక్షాల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. దీంతో, ఇరు కుటుంబాలు, పెద్ద మనుషులు డిఎస్పీ జగన్నాధ రావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే సమస్య పై ప్రత్యేక చొరవ చూపిన రూరల్ సిఐ సునీత మరియు పట్నం ఎస్సై మహమ్మద్ అర్షద్ లను డిఎస్పీ అభినందించారు.

## లారీ డ్రైవర్ మృతి ఘటనపై కేసు నమోదు



తాడిపత్రి,:లారీ డ్రైవర్ అనుమానాస్పద మృతి ఘటనపై తాడిపత్రి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నంద్యాల జిల్లా ఆవుకు మండలం ఆవుకు గ్రామానికి చెందిన మోపురి వెంకటలక్ష్మి (40) ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఆమె భర్త మోపురి నాగేంద్ర (46) గత 20 సంవత్సరాలుగా లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. ఈ నెల 2వ తేదీన తాడిపత్రికి చెందిన లారీలో మంగళూరుకు లోడింగ్ నిమిత్తం నాగేంద్ర, గుండ్లసింగవరం గ్రామానికి చెందిన క్లీనర్ రామకృష్ణారెడ్డితో కలిసి వెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.శనివారం నాగేంద్ర తన భార్యకు ఫోన్ చేసి తాను తాడిపత్రికి వస్తున్నానని, ప్రయాణ సమయంలో కొంతమందితో గొడవ జరిగినట్లు తెలిపిన అనంతరం ఫోన్‌లో అందుబాటులోకి రాలేదని తెలిపారు.మరుసటి రోజు ఆదివారం ఉదయం తేరన్నపల్లె క్రాస్ సమీపంలో నాగేంద్ర మృతి చెంది ఉన్నట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందింది.మృతుడి శరీరంపై ఎటువంటి రక్త గాయాలు కనిపించకపోవడంతో, అధికంగా మద్యం సేవించడం వల్ల మృతి చెందాడా, లారీ యజమాని లేదా క్లీనర్‌తో ఏదైనా గొడవ జరిగిందా, లేక ఇతర కారణాల వల్ల మృతి సంభవించిందా అనే అంశాలను నిర్ధారించేందుకు మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రోడ్డు ప్రక్కన ప్రమాదకరంగా నీటి సంపు తొట్టె

**విష సర్పాల సంచారం**

**పలుమార్లు విన్నవించినా**

**స్పందించని పంచాయతీ శాఖ**



ముదిగుబ్బ, : ముదిగుబ్బ మండల కేంద్రంలోని స్థానిక దొరిగిల్లు రోడ్డులో నీటి సొంపు తొట్టె సుమారు 5.5 అడుగుల మేర గుంతతో ప్రమాదకరంగా మారింది. సత్యసాయి వాటర్ సప్లై కోసం ఏర్పాటుచేసిన నీటి సంపు తొట్టెకు పైకప్పు మూత వేయకపోవడంతో అటు పాదచారులు ఇటు వాహనదారులు ఏమాత్రం నిర్లక్ష్యంగా వచ్చినా పెద్ద ప్రమాదం తప్పదు అన్న స్థాయిలో ఉంది. సమస్యపై పలుమార్లు స్థానికులు సంబంధిత పంచాయతీ శాఖకు విన్నవించినప్పటికీ స్పందన లేక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం వాహనాలు పాదచారుల తో రద్దీగా ఉండే ప్రాంతంలో కూడా ఇంత నిర్లక్ష్యంగా పైకప్పు వేయకపోవడం తో ఎప్పుడేం ప్రమాదం జరుగుతుందోనని, ఆ నీటి తొట్టె లో విషపూరిత పాములు సంచరిస్తుండ టం తో స్థానికులు బిక్కుబిక్కుమంటున్నారు. కావున సంబంధిత పంచాయతీ శాఖ ఇప్పటికైనా స్పందించి నీటి సంపు తోటకు పైకప్పు మూతను ఏర్పాటు చేసి ప్రమాదాన్ని నివారించాలని కోరు తున్నారు.

## పులేరులో 8 మంది జూదరులు అరెస్టు

**రూ.21350 నగదు స్వాధీనం**

గోరంట్ల, గోరంట్ల మండలం లోని పులేరు గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న 8 మంది జూదరులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.21350 వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు సీఐ బోయ శేఖర్ తెలిపారు, మండలం లో ఎక్కడైనా సరే పేకాట ఆడుతున్న ఆడిస్తున్న వారి సమాచారం పోలీసులకు అందించాలని సీఐ కోరారు.



## మహేశ్‌బాబు పుట్టినరోజు వేళ
# శుభాకాంక్షల వెల్లువ..



టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేశ్‌బాబు పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియా మొత్తం శుభాకాంక్షలతో హోరెత్తుతోంది. ఆగస్టు 9న మహేశ్‌బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని సినీ ప్రముఖులు, అభిమానులు ఆయనకు ప్రత్యేకంగా విషెస్ చెబుతున్నారు. మహేశ్ సినీ ప్రయాణం, సేవా కార్యక్రమాలను గుర్తుచేసుకుంటూ పలువురు స్టార్ హీరోలు ఆయనపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. మెగాస్టార్ చిరంజీవి మహేశ్‌బాబుకు ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మహేశ్ ఎదుగుదలను ఎన్నో ఏళ్లుగా చూస్తూ రావడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందని చిరంజీవి పేర్కొన్నారు.భారతీయ సినిమాలో అత్యంత ప్రేమాభిమానాలు పొందుతున్న ప్రముఖ నటుల్లో ఒకరిగా మహేశ్ ఎదగడం గర్వంగా ఉందని అన్నారు. భగవంతుడు ఎల్లప్పుడూ మహేశ్‌ను ఆశీర్వదించాలని కోరుకుంటున్నట్లు చిరంజీవి తెలిపారు. మరోవైపు మహేశ్‌బాబుకు శుభాకాంక్షలు చెబుతూ పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్ కూడా ప్రత్యేక సందేశాన్ని పంచుకుంది. సూపర్‌స్టార్ మహేశ్‌బాబుకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ.. ఆయనకు మంచి ఆరోగ్యం, సంతోషం, మరెన్నో విజయాలు దక్కాలని ఆకాంక్షించింది. ముఖ్యంగా మహేశ్‌బాబు చేస్తున్న సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా ప్రశంసించారు. చిన్నారులకు సహాయం చేయడంలో ఆయన చూపిస్తున్న నిబద్ధత, మానవతా దృక్పథం ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తోందని పేర్కొన్నారువిక్టరీ వెంకటేష్ కూడా తనదైన శైలిలో మహేశ్‌బాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. 'నా చిన్నోడు మహేష్' అంటూ ఆప్యాయంగా సంబోధించిన వెంకటేష్.. మహేశ్ జీవితంలో ఎల్లప్పుడూ ప్రేమ, నవ్వులు నిండాలని ఆకాంక్షించారు. అంతేకాదు, మహేశ్ నటిస్తున్న 'వారణాసి'పై కూడా వెంకటేష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సినిమాలో రుద్ర పాత్రలో మహేశ్ రగ్గడ్‌గా, హ్యాండ్సమ్‌గా కనిపిస్తున్నాడని ప్రశంసించారు. వచ్చే ఏడాది 'వారణాసి'తో మహేశ్ ప్రపంచాన్ని ఏలబోతున్నాడని పేర్కొంటూ.. ఆ సినిమాను చూసేందుకు తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని తెలిపారు. మహేశ్‌బాబు ప్రస్తుతం దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి తెరకెక్కిస్తున్న భారీ ప్రాజెక్ట్ 'వారణాసి'లో నటిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన మహేశ్ లుక్స్ ఇప్పటికే అభిమానుల్లో భారీ హైప్‌ను క్రియేట్ చేశాయి. రుద్ర పాత్రలో మహేశ్ కనిపించిన తీరు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక మహేశ్‌బాబు పుట్టినరోజు సందర్భంగా అభిమానులు కూడా భారీ ఎత్తున సెలబ్రేషన్స్ నిర్వహిస్తున్నారు. థియేటర్లలో ఆయన పాత సినిమాల రీ-రిలీజ్‌లు, ప్రత్యేక కార్యక్రమాలు, సోషల్ మీడియాలో ట్రెండ్స్‌తో సూపర్‌స్టార్ బర్త్‌డేను ఘనంగా జరుపుకుంటున్నారు.

## బోనాల పండుగలో విజయ్ సందడి



హైదరాబాద్‌లో బోనాల పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. నగరంలోని అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకుని అమ్మవారికి బోనాలు సమర్పిస్తూ మొక్కులు చెల్లించుకుంటున్నారు. సామాన్య భక్తులతో పాటు సినీ ప్రముఖులు కూడా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు. ఈ క్రమంలో టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ తాజాగా లాల్ దర్వాజా అమ్మవారిని దర్శించుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా ఆలయానికి వచ్చిన విజయ్.. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదం తీసుకున్నారు

# విభేదాలు నిజమేనా...?



గ్లామర్ షోకు దూరంగా, కథాబలమున్న సినిమాలు చేస్తూ తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు సోనాక్షి సిన్హా. కెరీర్ పీక్స్‌లో ఉండగానే జహీర్ ఇక్బాల్ అనే నటుడితో ప్రేమలో పడి ఆయనను వివాహం చేసుకున్నారు. పెళ్లి తర్వాత సెలెక్టివ్‌గా సినిమాలు చేసుకుంటూ వస్తున్నారు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే సోనాక్షి సిన్హా. తన సినిమాలు, షూటింగ్స్, ఇతర వ్యక్తిగత విషయాల గురించి అభిమానులతో పంచుకుంటూ ఉంటారు. ఇక భర్త జహీర్‌తో కలిసి రీల్స్, వీడియోలు చేస్తూ సందడి చేస్తుంటారు.బాలీవుడ్‌లోని అందరూ నటీనటులతో సోనాక్షి సిన్హాకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. అయితే ఓ నటితో ఆమెకు విభేదాలు చోటు చేసుకున్నట్లుగా సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఆమె ఎవరో కాదు.. బాలీవుడ్ నటి అనుష్క శర్మ. తొలినాళ్ల నుంచి వీరిద్దరూ మంచి ఫ్రెండ్స్... ఇద్దరికీ పెళ్లిళు అయినప్పటికీ అదే అనుబంధాన్ని కొనసాగిస్తున్నారు. అయితే అనూహ్యంగా అనుష్క శర్మను ఇన్‌స్టాగ్రామ్‌లో అన్‌ఫాలో చేశారు. ఆమెనే కాదు అనుష్క భర్త, టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీని కూడా సోనాక్షి అన్‌ఫాలో చేసినట్లు సోషల్ మీడియాలో నెటిజన్లు స్క్రీన్ షాట్లతో సహా పెడుతుండటం బాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది అనుష్క శర్మ- విరాట్ కోహ్లీలను సోనాక్షి సిన్హా ఎందుకు అన్‌ఫాలో చేశారన్నది మాత్రం తెలియరాలేదు. దీనికి సంబంధించి సోషల్ మీడియాలో రకరకాల వాదనలు తెరపైకి వస్తున్నాయి. నిజంగానే సోనాక్షి- అనుష్కల మధ్య ఏవైనా విభేదాలు చోటు చేసుకున్నాయా? లేక ఇదంతా మీడియా సృష్టా అన్నది తెలియాలంటే ఇద్దరిలో ఒకరు స్పందించాల్సిందే.




## అనిల్ రావిపూడి క్రేజీ ప్లాన్..



టాలీవుడ్ సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో విక్టరీ వెంకటేష్, నందమూరి హీరో కళ్యాణ్ రామ్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న క్రేజీ మల్టీస్టారర్ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రంలో కీర్తి సురేష్, కృతి శెట్టి హీరోయిన్లుగా నటిస్తున్నారు. అయితే తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఇండస్ట్రీలో ఓ ఆసక్తికరమైన వార్త వైరల్ అవుతోంది. గతంలో 'గుంటూరు కారం' సినిమా కోసం వేసిన ప్రత్యేకమైన హౌస్ సెట్‌లో వెంకటేష్, కళ్యాణ్ రామ్, కీర్తి సురేష్, కృతి శెట్టిలపై ఓ అదిరిపోయే సాంగ్‌ను అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. మ్యూజిక్ సెన్సేషన్ జీవీ ప్రకాష్ కుమార్ ఈ మాస్ నంబర్‌కు అదిరిపోయే ట్యూన్ అందించారు.ఈ భారీ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌ను వచ్చే సంక్రాంతి కానుకగా విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. అంతేకాకుండా ఈ చిత్రానికి 'జనవరి 13 విడుదల' అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎస్ క్రియేషన్స్, సురేష్ ప్రొడక్షన్స్ సమర్పణలో షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి ఈ సినిమాను నిర్మిస్తుండగా, జీ స్టూడియోస్ కూడా భాగస్వామ్యం వహిస్తోంది. నవంబర్ నాటికి షూటింగ్ మొత్తం పూర్తి చేయాలని దర్శకుడు అనిల్ రావిపూడి ప్లాన్ చేశారు.

## అభిమానులకు మోహన్ లాల్ క్షమాపణలు



ఆస్ట్రేలియాలోని సిడ్నీ వేదికగా జరగాల్సిన తన లైవ్ స్టేజ్ షో వీసా సమస్య కారణంగా వాయిదా పడటంతో మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఊహించని పరిణామం పట్ల ఆయన అభిమానులకు, నిర్వాహకులకు క్షమాపణలు చెబుతూ సింగపూర్ నుండి ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. తన 50 ఏళ్ల సినీ కెరీర్‌లో ఇలాంటి పరిస్థితి ఎదురుకావడం ఇదే మొదటిసారి అని ఆయన పేర్కొన్నారు.సింగపూర్ లో ఉన్న తనకు ఆస్ట్రేలియా వీసా సమయానికి రాకపోవడం వల్లనే తాను సిడ్నీ వెళ్లలేకపోయానని, అయితే సింగర్ కేఎస్ చిత్రతో సహా మిగతా బృందమంతా ఇప్పటికే సిడ్నీ చేరుకున్నారని ఆయన తెలిపారు. ఇది టెక్నికల్ లేదా క్లెరికల్ పొరపాటు కావచ్చని, దీనికి ఎవరిని తాను బ్లేమ్ చేయదలచుకోలేదని, ఈ తప్పు పూర్తిగా తనదేనంటూ మొత్తం బాధ్యతను తానే మోస్తున్నట్లు మోహన్ లాల్ స్పష్టం చేశారు. ఈ ప్రదర్శన కోసం చాలా దూరం నుండి డ్రైవ్ చేసుకుని వచ్చిన ప్రేక్షకులకు హృదయపూర్వక క్షమాపణలు తెలుపుతున్నానని, తాను పూర్తిగా అసహాయ స్థితిలో ఉన్నానని ఆయన భావోద్వేగానికి గురయ్యారు. త్వరలోనే అదే టీమ్‌తో మళ్లీ సిడ్నీకి వచ్చి అద్భుతమైన షోను నిర్వహిస్తామని ఆయన అభిమానులకు గట్టి హామీ ఇచ్చారు.

## అదిరిపోయే రిప్లై

నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ది ప్యారడైజ్' చిత్రంలో కీర్తి సురేష్ ఓ స్పెషల్ సాంగ్ చేస్తుండటంపై కొద్ది రోజులుగా నెట్టింట చర్చ జరుగుతోంది.ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో ఓ మహిళా ఇన్‌స్టాగ్రామ్ యూజర్ కీర్తి సురేష్‌ను విమర్శిస్తూ వీడియో పోస్ట్ చేసింది. కెరీర్‌లో సరైన పాత్రలు రాకపోవడం వల్లే కీర్తి ఈ స్పెషల్ డ్యాన్స్ నంబర్ చేస్తోందని, అంతేకాకుండా ఇది తెలుగు చిత్రం కాకుండా కన్నడ సినిమా అంటూ తప్పుగా మాట్లాడింది. ఆ వీడియోపై స్పందించిన కీర్తి సురేష్ ఎలాంటి సీరియస్ కామెంట్స్ చేయకుండా తనదైన శైలిలో ఫన్నీగా కౌంటర్ ఇచ్చారు. "వేరా లెవెల్ పోస్ట్ ఇది! కానీ చిన్న కరెక్షన్. నాని నటిస్తోంది తెలుగు సినిమా, కన్నడ కాదు" అంటూ తమిళంలో సరదాగా రిప్లై ఇచ్చి ట్రోలర్స్‌కు చెక్ పెట్టారు. ప్రస్తుతం ఈ కామెంట్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

Edited, Printed And Published Owned By K. Naresh Kumar, Flat No: 309/2, Krishna Plaza, Khairatabad, Hyderabad-50004. TELANGANA STATE, Website: www. prajamudra.Com, Email:mudranewstelugu@gmail.com, cell: 9573800809